విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వ కృషి

● ఎమ్మెల్యే మందుల సామేలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి, నవంబర్ 2: ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల హస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యయమని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం తుంగతుర్తిలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలల్లో కాస్మోటిక్, డైట్ ఛార్జీల పెంపుపై నిర్వహించిన కృతజ్ఞత సభలో పాల్గొని మాట్లాడారు. రానున్న రోజుల్లో మండలకేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఐటీఐ, ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అనంతరం పాఠశాల అధ్యాపక బృందం ఎమ్మెల్యేను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో తాసీల్దార్ దయానందం, ఎంపీడీఓ శేషు కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోవర్ధన్, కొండరాజు, నాయకులు చింతకుంట్ల వెంకన్న, తప్పట్ల శంకర్, సుమన్, దాసరి శ్రీను, జలేందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సూర్యాపేట టౌన్: సమగ్ర కుటుంబ సర్వేలో ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించి, విజయవంతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇంటింటీ సర్వే, డీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

సీనియర్ పాస్టర్ మోజెస్ ఐజయ్య మృతి

ఐజయ్యకు నివాళులర్పిస్తున్న క్రైస్తవులు

సూర్యాపేటటౌన్, నవంబర్ 2 : సూర్యాపేట మండలపరిధిలోని టేకుమట్ల గ్రామానికి చెందిన సెంటినరీ చర్చి పాస్టర్ సి.మోజెస్ ఐజయ్య శనివారం మృతి చెందారు. నియోజకవర్గ క్రైస్తవ నాయకులు, పాస్టర్స్, విశ్వాసులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి క్రైస్తవ సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిషప్ దుర్గం ప్రభాకర్, రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇరుగు సంసోన్, పి.జాన్‌మార్క్, జాటోతు డేవిడ్‌రాజ్, ఇంజ మూరి గాబ్రియేల్, జలగం జేమ్స్, ధరావత్ లాకునాయక్, బొజ్జ ప్రాంత్, గుంటూరు బాబురావు, గుగులోతు బాలాజీనాయక్, సిహెచ్.అబ్రహంచ, కోర్నేలి పాల్‌క్మీ, సంసన్ నాయక్, దానియేలు తదితరులున్నారు.

జేఎల్ ఫలితాల్లో సత్తా చాటిన రాంబాబు

భూక్యా రాంబాబు

చింతలపాలెం, నవంబర్ 2: టీజీపీఎస్సీ ప్రకటించిన జేఎల్ ఫలితాలలో మండలపరిధిలోని యర్రకుంటతండా గ్రామానికి చెందిన భూక్యా రాంబాబు మల్టీజోన్-2 రాష్ట్రస్థాయిలో 41 వ ర్యాంక్, జిల్లా స్థాయిలో 18వ ర్యాంక్ సాధించారు. పోటీ పరీక్షలో మొత్తం 450 మార్కులకు గాను 342 మార్కులు సాధించి జూనియర్ లెక్చరర్(చరిత్ర) గా ఉద్యోగాన్ని సాధించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. రాంబాబు మాట్లాడుతూ ఈ పోటీ పరీక్షల కొరకు తాను కోచింగ్ తీసుకోలేదని, పట్టుదలతో ఓ ప్రణాళిక ప్రకారం చదివి ఉద్యోగాన్ని సాధించినట్లు తెలిపారు. తాను చింతలపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకున్నానని, ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ(చరిత్ర) పూర్తి చేశానన్నారు.

పాలాలకు దారి కోసం రైల్వే అధికారులకు వినతి

వివరాలు తెలుసుకుంటున్న రైల్వే విచారణాధికారి రాంబాబు

మేళ్లచెర్వు, నవంబర్ 2: మండలపరిధిలోని రామాపురం శివారులో పదేళ్లక్రితం రైల్వే ట్రాక్ నిర్మాణం జరిగింది. దీంతో పొలాలకు వెళ్లేందుకు దారి లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పలుమార్లు రైల్వే అధికారులకు విన్నవించిన ప్రయోజనం లేకుండా పోయింది. ఇటీవల గ్రామానికి చెందిన పలువురు కేంద్ర రైల్వే మంత్రికి ఆన్ లైన్‌లో సమస్యను పంపించారు. దీంతో శనివారం మఠంపల్లికి చెందిన రైల్వే అధికారి రాంబాబు వచ్చి స్థానికులను విచారించారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆయన తెలిపారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక మాస పూజలు ప్రారంభం

మేళ్లచెర్వులో గోమాతకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు.

నేరేడుచర్ల, నవంబర్ 2 : కార్తీక మాస ప్రారంభం సందర్భంగా నేరేడుచర్ల అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో, పంచామృతాలతో ప్రత్యేక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. కార్తీక మాసం ప్రారంభం రోజు భక్తులు పుణ్య స్నానాలు చేసి, తెల్లవారుజాము నుంచి ఆలయం భక్తులతో నిండిపోయింది. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ చైర్మన్ రాచకొండ రామ కోటేశ్వరరావు పర్యవేక్షించారు.

గరిడేపల్లి : కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా గరిడేపల్లి శివాలయంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి పీఠం వద్ద శనివారం స్వామి వారికి అమ్మవారికి పంచామృతాలతో వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి నూతన వస్త్రాలతో అలంకారం చేసి నీరాజనం, మంత్రపుష్పాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి దీక్షా స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు: స్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస తొలిరోజు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున పంచామృత అభిషేకాలు, మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, నీరాజన మంత్రపుష్పం,ప్రత్యేక పూజలు, అమ్మవారికి కంకుమ పూజల అనంతరం స్వామివారిని అర్చకులు శివవిష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మలు పూలతో విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా గోమాతకు విశిష్ట పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎస్సై పరమేష్, ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి, రెన్నోవేషన్ కమిటీ చైర్మన్ శంభిరెడ్డి, సభ్యులు, సిబ్బంది, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్స్ పోయినది

సింగారపు అనుష, అలియాస్ ఎలిగేర్ల అనుష W/o.ఎలిగేర్ల రాంబాబు, గ్రామం బొప్పారం, మండలం కేతేపల్లి, నల్లగొండ జిల్లా నా యొక్క లింక్ డాక్యుమెంట్ నెం.7967/2021 నల్లగొండ చందు మీ సేవ పరిసరాలలో పోయినది. దొరికినవారు సంప్రదించండి. సెల్:95424 21434.

NLG-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

WANTED

★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777100 | తుంగతుర్తి : 9182777638

సమగ్ర కుటుంబ సర్వే సమర్థంగా చేపట్టాలి

● ఆర్డీఓ సూర్యనారాయణ


ఎర్రపహాడ్ గ్రామంలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ

మఠంపల్లిలో మాట్లాడుతున్న తాసీల్దార్ రాథోడ్

చిలుకూరులో సర్వేలో తాసీల్దార్, అధికారులు

నడిగూడెం, నవంబరు 2: మండలపరిధిలోని వేణుగోపాలపురంలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను ఆర్డీఓ సూర్యనారాయణ శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎన్యూమరేటర్లు అన్ని వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఎన్యూమరేటర్లకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఆర్డీఓ వెంట ఎంపీడీఓ ఇమామ్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మఠంపల్లి : సమగ్ర కుటుంబ సర్వే విజయవంతం చేయాలని తాసీల్దార్ మంగా రాథోడ్ సూచించారు. శనివారం స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన అంశాలపై సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సీఆర్పీ, అతిథి ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలన్నారు. నమోదు వివరాలను సూపర్‌వైజర్లు క్షణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు,పంచాయితీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చిలుకూరు, నవంబరు 2 : సమగ్ర సర్వేను ఈనెల 6 నుంచి 18 వరకు సమర్థవంతంగా నిర్వహించాలని తాసీల్దార్ ద్రువకుమార్ అన్నారు. శనివారం చిలుకూరులోని ఒకటో వార్డులో సమగ్ర సర్వేలో భాగంగా ఇంటి నెంబర్ల ఆధారంగా బ్లాకుల వారీగా విభజన ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం సర్వేను పూర్తి చేయాలన్నారు. ఇంటి నెంబర్ల ప్రకారం ప్రతి ఎన్యూమరేటర్‌కు 150 నుంచి 175 ఇళ్లు సర్వే చేయనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ అశోక్, ఆర్ఐ మంత్రిప్రగడ సీతయ్య, గ్రామకార్యదర్శి షరీఫుద్దీన్, ఎన్యూమరేటర్ ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

నూతనకల్ : సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీఓ వేణుమాదవ్‌రావు కోరారు. శనివారం మండలపరిధిలోని ఎర్రపహాడ్ గ్రామాన్ని సందర్శించి సర్వేను తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఒక్కో ఎన్యూమరేటర్ 175 కుటుంబాలను సర్వే చేయాలన్నారు. ప్రోఫార్మలో తప్పులు దొర్లకుండా పక్కగా నిర్వహించాలని ఆర్డీఓ సూచించారు. ఆయన వెంట తాసీల్దార్ శ్రీనువాస్‌రావు, ఎంపీడీఓ సునీత తదితరులు ఉన్నారు.

నియోజకవర్గంలో నేడు మంత్రులు పర్యటన

గరిడేపల్లి/ హుజూర్‌నగర్: నేడు గరిడేపల్లిలో రాష్ట్ర మంత్రుల బృందం పర్యటించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. గరిడేపల్లి మండలపరిధిలోని గడ్డిపల్లిలో రూ.200 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు గడ్డిపల్లికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు రానున్నారు. అనంతరం హుజూర్‌నగర్‌లోని హౌసింగ్ కాలనీలో లబ్ధిదారులతో చర్చ అనంతరం హెలికాప్టర్‌లో బేగంపేటకు తిరుగు ప్రమాణం కానున్నారు.

రేపు కోదాడలో మంత్రి ఉత్తమ్ సమీక్ష

కోదాడ, నవంబరు 2: రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం కోదాడలోని మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు చెందిన పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. సోమవారం మధ్యాహ్నం నుంచి రాత్రి 7 గంటల వరకు సమీక్షలు నిర్వహించనున్నారు. నీటిపారుదల ఎత్తిపోతల పథకాలపై , సాగు, ధాన్యం కొనుగోళ్ల అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

అనంతరం రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్, విద్యుత్, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమీక్షలకు ఎమ్మెల్యే పద్మావతితో పాటు ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారు.

మూసీ ప్రక్షాళన చేపడతాం

● టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి

మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

సూర్యాపేటటౌన్, నవంబర్ 2 : మూసీ నదిని ప్రక్షాళన చేసి, స్వచ్ఛమైన నీటిని ప్రహహింప చేస్తామని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు. శనివారం రమేష్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పది నెలలుగా కాంగ్రెస్ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రైతులకు రుణమాఫీ, 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. హైదరాబాద్‌లో నుంచి మూసీ నదిని ప్రక్షాళన చేసి ప్రజలకు ఉపయోగపడేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చి దిద్దుతుందన్నారు. మూసీ బాధితులకు డబు ల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చిందన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు షఫీఉల్లా, వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్, గట్టు శ్రీనివాస్, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ఫారూక్, పిల్లల రమేష్‌నాయుడు, వల్దాస్ దేవేందర్, యాట ఉపేందర్, ధర్మానాయక్ ఉన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి : డీఎంహెచ్‌ఓ

రావులపల్లి పీహెచ్‌సీ తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ డాక్టర్ కోటాచలం

జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం

తుంగతుర్తి, నవంబర్ 2 : ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం సూచించారు. శనివారం మండలపరిధిలోని రావులపల్లిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేసి, మాట్లాడారు. జాతీయ టీకాల కార్యక్రమాన్ని వందశాతం పూర్తి చేయాలని, ఎన్‌టీఈపీ ప్రోగ్రాంలో భాగంగా వైద్యశిబిరాలు నిర్వహించాలని సూచించారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ లింగమూర్తి, హెచ్ఈవో తాడూరి వెంకన్న, రవికుమార్, మ్యాషిహా, ఫార్మాసిస్ట్ శోభారాణి, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, యాదగిరి, భాస్కర్, జూనియర్ అసిస్టెంట్ శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేల పేరుతో పాఠశాలల మూసివేత సరికాదు : డీటీఎఫ్

సమావేశంలో మాట్లాడుతున్న డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లింగయ్య

సూర్యాపేట అర్బన్ నవంబర్ 2 : సర్వే ల పేరుతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూసివేయాలనే నిర్ణయం సరైనది కాదని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య అన్నారు. శనివారం సూర్యాపేట కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ప్రాథమిక పాఠశాలలను మధ్యాహ్నం మూసీ వేసి, సర్వే చేయడం వల్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నష్టపోతారన్నారు. మధ్యాహ్న సమయంలో సర్వే నిర్వహిస్తే ప్రజలు అందుబాటులో ఉండరని, దాని వల్ల సమయం వృథా అవుతుందన్నారు. ప్రతి పాఠశాల నుంచి 50 శాతం మంది ఉపాధ్యాయులను ఉదయం 7 నుంచి 11 గంటల వరకు సర్వేకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీవీ రావ్ ధశరథ రామారావు, వెంకటేశ్వర్లు, యోగానంద్, వేణు, రమణ, సిద్దిక్ పాషా, క్రాంతికుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను పరిశీలించిన డీఎస్‌ఓ

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్‌ఓ

చివ్వెంల,నవంబర్ 02: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి పద్మ సూచించారు. శనివారం చివ్వెంల శివారులో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యం ప్రభత్వం సూచించిన నిర్ణీత ప్రమాణాల ప్రకారం తీసుకరావలన్నారు. మద్దతు ధరతోపాటు సన్న రకాల ధాన్యానికి రూ.500 ల బోనస్ పొందవచ్చాన్నారు. డీఎస్ఓ వెంట అధికారులు సిబ్బంది ఉన్నారు.

భావనారుషి ఆలయానికి ధ్వజస్తంభం బహూకరణ

మేళ్లచెర్వు, నవంబర్ 2: మేళ్లచెర్వు శివాలయం వెనుక నూతనంగా నిర్మిస్తున్న భద్రావతి భావనారుషి ఆలయానికి మండలకేంద్రానికి చెందిన గజ్జెల శంకర్‌రెడ్డి రూ.1.25 లక్షల విలువైన రాతి ధ్వజస్తంభాన్ని బహూకరించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సామి లేటి రంగారావు, మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మిట్టకోలు సాయికుమార్ శనివారం తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల, నవంబర్ 2 : నేరేడుచర్ల పట్టణంలో ఆదివారం నాడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పాడుతుందని ట్రాన్స్‌కో ఇంచార్జి ఏఈ పందిరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని జాన్‌పహాడ్ రోడ్డులోని ఎర్‌ఆర్ ప్రైడ్ పంక్షన్ హాల్ సమీపంలోని విద్యుత్ లో ఓల్టేజీ నివారణకు నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

విద్యాజ్యోతి పథకాన్ని అమలు చేయాలి : బీఆర్ఎస్

నూతనకల్ ; నవంబర్ 2 : విద్యాజ్యోతి పథకాన్ని అమలు చేయాలని బీఆర్ఎస్ ఎస్సీసెల్ జిల్లా నాయకులు బత్తుల విద్యాసాగర్ డిమాండ్ చేశాడు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో బత్తుల విజయ్‌కుమార్, సైదులు, నగేష్, చిరంజీవి, వెంకన్న, నాగరాజు, లింగయ్య ఉన్నారు.

కేటీఆర్ పాదయాత్రతో పార్టీ బలోపేతం

● బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి నర్సింహారావు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహారావు

నేరేడుచర్ల, నవంబర్ 2 : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కోరిక మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ త్వరలో రాష్ట్ర వ్యాప్త పాదయాత్ర చేపడతానని ప్రకటించడం హర్షణీయమని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహారావు అన్నారు. శనివారం నేరేడుచర్లలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలైన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. పదినెలల కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి ఏర్పడిందన్నారు. బడికి పోయే పిల్లల నుంచి వృద్ధుల దాకా రోడ్డేక్కే పరిస్థితి ఏర్పడిందన్నారు. రానున్న రోజుల్లో కేటీఆర్ పాదయాత్రతో పార్టీ బతికి పేతం అవుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అలాగే రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సమావేశంలో నాగార్జున, బి. నాగశేఖర్, ఎన్ వాసు, కొత్త నాగయ్య ఉన్నారు.

ట్రాక్టర్ ను బైకుతో ఢీకొట్టి యువకుడు మృతి

మృతుడు గణేశ్

కోదాడ టౌన్, నవంబరు 2: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడు నిలిచి ఉన్న లారీని తప్పించబోయి ట్రాక్టర్‌ను బైకుతో ఢీకొట్టి యువకుడు మృతి చెందిన ఘటన కోదాడ పట్టణ పరిధిలోని గుడిబండ రోడ్డులో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నేలకొండపల్లి గ్రామానికి చెందిన రాజపుత్ర గణేశ్(21) పట్టణంలోని భవానినగర్‌లో ఉన్న ఉద్యోగుల కోసం వచ్చి పట్టణంలోని అక్క బావ ఇంట్లో ఉంటున్నాడు. శనివారం ఇంటి వద్ద నుంచి ద్విచక్ర వాహనంపై ఖమ్మం వెళ్లే గ్రామంలో మేళ్లచెరువు వెళ్లే ప్రధాన రహదారిపై రోడ్డు పక్కన ఉన్న లారీని తప్పించబోయి ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌ను ఢీకొట్టి అక్కడికక్కడే మృతిచెందాడు. తరుచూ ప్రమాదాలు జరుగుతున్న రోడ్డు భద్రత చర్యలు తీసుకోవడంతో స్థానిక పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలోనే ఓ వ్యక్తి డీసీఎం ఢీకొని చనిపోయాడు.

ట్యాంకర్‌లో గంజాయి తరలింపు

వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌చార్జి సీఐ రామకృష్ణారెడ్డి

మేళ్లచెర్వు, నవంబర్ 2: పుష్పా సినిమా తరహాలో ట్యాంకర్‌లో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని మేళ్లచెర్వు శివారులో పోలీసులు పట్టుకున్నారు. కోదాడ ఇంచార్జి రూరల్ సీఐ రామకృష్ణారెడ్డి వివరాలు వెల్లడించారు. గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై పరమేష్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ క్రాస్ రోడ్డు ట్యాంకర్‌ను పట్టుకున్నారు. విజయవాడకు చెందిన డ్రైవర్ సింహాద్రి నాగరాజును అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుంచి 252 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అతనిని విచారించగా ఒడిషాలోని గుర్తు తెలియని వ్యక్తి నుంచి గంజాయిని కొనుగోలు చేసి, మండల కేంద్రానికి చెందిన తన ముగ్గురు మిత్రులు తాగడానికి తెస్తున్నట్లు అంగీకరించారు. ఈ మేరకు నాగరాజుపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

పెండింగ్ బిల్లులకోసం మాజీ సర్పంచ్‌ల పోరుబాట

నూతనకల్ ; నవంబర్ 2 : పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 4 చలో హైదరాబాద్‌లో నిర్వహించే పోరుబాటను విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు చూడి లింగారెడి పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలో లింగారెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో తమ పదవీ కాలంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనుల బిల్లులు ఇప్పటీవరకు విడుదల చేయాలేదన్నారు. గ్రామాభివృద్ధి పనులు, పంచాయతీ తీర్మాణాల పనులు, అధికారులు ఆదేశించిన పనులు, ఉపాధి పథకం ద్వారా చేపట్టిన పనులు అప్పులు చేసి మరీ పూర్తి చేశామన్నారు. వెంటనే బిల్లులను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్‌లు కుందెన అమ్మక్క, కోచ్చెర్ల బాబు, కోంపెల్లి రాంరెడ్డి, పట్టేటి వినోద, బొల్లెపల్లి అశోక్, రామస్వామి, సత్యానారాయణ, తదితరులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

మేళ్లచెర్వు, నవంబర్ 2: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు భాగ్యరాజ్ అన్నారు. శనివారం మేళ్లచెర్వులోని కృషి విద్యాల